క్లుప్తంగా

చేప పిల్లల పంపిణీ



ఊర చెరువులో చేప పిల్లలు వదులుతున్న మత్స్య సొసైటీ అధ్యక్షుడు, సర్పంచ్

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల ఊర చెరువులో శుక్రవారం మత్స్య సొసైటీ అధ్యక్షుడు జాన్ షరీఫ్, కార్యదర్శి జానీ, స్థానిక సర్పంచ్ జోగు సరోజనిపిచ్చిరెడ్డిలు సొంత ఖర్చుతో మూడవ విడత చేప పిల్లలు వదిలారు. రఫీ తదితరులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో భక్తిశ్రద్ధలతో సహస్ర కుంకుమార్చనలు



సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్ర కుంకుమార్చనలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నారాయణపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : మండల పరిధిలోని నారాయణపురంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ యాతాకుల జ్యోతి ప్రారంభించారు. అలాగే సిరిపురంలో ఆ గ్రామ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జ్యోతి మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఏపీఎం రామలక్ష్మి, సహకార సంఘం మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస రెడ్డి, నారాయణపురం సర్పంచ్ అట్లూరి నాగేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడికి సన్మానం



గుంటి పిచ్చయ్యను సన్మానిస్తున్న సర్పంచ్, సత్యనారాయణ

మునగాల : బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని నర్సింహాపురంలో నిర్వహించిన వేడుకలలో అంబేడ్కర్ వేషధారణలో పాల్గొన్న ప్రముఖ రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్యను గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ కారింగుల నాగమణి, సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

చిలుకూరు : మండల కేంద్రంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు శుక్రవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అలాగే మండల పరిధిలోని బేతవోలులో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ శిరీషానాగేంద్రబాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మదీనా మసీదులో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని సీతారాంనగర్‌లో గల మదీనా మసీదులో శుక్రవారం కౌన్సిలర్ అస్మానసీర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమావేశం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ నాయకుడు వి.సైదులు అన్నారు. చింతలపాలెం మండలం దొండపాడులో శుక్రవారం సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిమెంట్ పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తుందన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సీతారాంరెడ్డి, కమల్, సైదాచారి, నాగరాజు, శ్రీను, శౌరి పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శం

అంబేడ్కర్ జయంతి వేడుకలను కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పట్టణాలు, గ్రామాల ప్రధాన సెంటర్లలో నాయకులు, ప్రజాప్రతినిధులు అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడ : కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, నాయకులు



హుజూర్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మునగాల : బరాఖత్‌గూడెంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి



కోదాడలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోదాడ : వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో..



కోదాడ : తెలంగాణ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో..



చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో..



మోతె : రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో..



మునగాల: నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



గరిడేపల్లి: గడ్డిపల్లి కేవీకేలో నివాళులర్పిస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు



నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..



హుజూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ రఘు



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో నివాళులర్పిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



మేళ్లచెరువు : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు



నడిగూడెం: బృందావనపురంలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



అనంతగిరి : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మేరిగె సైదులు, నాయకులు



కోదాడఅర్బన్ : బీజేపీ కార్యాలయంలో..



కోదాడరూరల్ : కూచిపూడిలో..



కోదాడఅర్బన్ : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్



నడిగూడెంలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ కవిత, తదితరులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎస్‌ఐ



మఠంపల్లిలో..



పాలకవీడు : తహసీల్దార్ కార్యాలయంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : నివాళులర్పిస్తున్న ఆర్డీఓ



మఠంపల్లి : యాతవాకిల్లలో..

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



హుజూర్‌నగర్ : అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



పాలకవీడు : అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న డెక్కన్ పరిశ్రమ సిబ్బంది

పాలకవీడు : అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆ పరిశ్రమలో జాతీయ అగ్నిమాపక వారోత్సవా లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప రిశ్రమ సేఫ్టీ ఆఫీసర్ వేణు తన బృందంతో అగ్ని ప్ర మాదాల నివారణ, ప్రమాదాలు జరిగినప్పుడు ఎదుర్కొనే పద్ధతులపై మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరరావు వివిధ శాఖల అధికారులు మెకానికల్ విభాగం పీఎస్ రావు, మైన్స్ కళ్యాణ్‌చక్రవర్తి, ఎలక్ట్రీషియన్ నరసింహారెడ్డి, ప్రాజెక్ట్స్ జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

హుజూర్‌నగర్ : అగ్ని ప్రమాదాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హుజూర్‌నగర్ ఫైర్ ఆఫీసర్ బాబాషర్ఫుద్దీన్ అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. తొలుత విధి నిర్వహణలో అసువులు బాసిన సిబ్బందికి మౌనం పాటించి నివాళి ఘటించారు. కార్యక్రమంలో సిబ్బంది మసూద్ అహ్మద్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సైదులు, సూర్యనారాయణ, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జువారి సిమెంట్ పరిశ్రమలో..

చింతలపాలెం మండలంలోని దొండపాడు పరిధిలో గల జువారి సిమెంట్ పరిశ్రమలో అగ్నిమాపక వారోత్సవంలో భాగంగా ఉద్యోగులకు, కార్మికులకు, సెక్యూరిటీ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. పరిశ్రమ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

మైహోం సిమెంట్ పరిశ్రమలో..

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను కార్మికులకు, ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, పర్సనల్ జీఎం నాగేశ్వరరావు, సేఫ్టీ డీజీఎం సూర్యనారాయణ, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సాంబయ్య, అగ్నిమాపక కేంద్ర అధికారి లక్ష్మయ్య, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో ప్రమాదం



హుజూర్‌నగర్‌లో ప్రజాచైతన్య యాత్రను ప్రారంభిస్తున్న గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్ : ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో దేశానికి ప్రమాదం పొంచి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో 'ఇంటింటికీ సీపీఐ' ప్రజాచైతన్య యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కమ్యూనిజం హోదాను, ఆ భావజాలాన్ని ప్రజల మనసుల నుంచి ఎవరు తీసేయలేరన్నారు. దేశ ప్రయోజనాల రీత్యా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బీజేపీకో హటావో దేశ్‌కో బచావో నినాదంతో ప్రజాఉద్యమం మొదలు పెట్టినట్లు పేర్కొన్నారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, సూర్యనారాయణ, రమేష్, వెంకన్న, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా : మాజీ ఎమ్మెల్యే



కోదాడరూరల్ : శ్రీ బాలఉగ్రనరసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న పద్మావతి

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో నిర్మిస్తున్న దూళ్లగుట్ట శ్రీ బాల ఉగ్రనరసింహస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. గ్రామస్తులు కలిసికట్టుగా దాదాపుగా రూ.6 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు.

అప్పిరెడ్డికి నివాళి..

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండకు చెందిన కాన్వాసింగ్ కోదాడ మాజీ అధ్యక్షుడు ఇర్ల అప్పిరెడ్డి గురువారం మృతి చెందారు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, పలు పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల సీతరాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పలు పార్టీల నాయకులు ఉన్నారు.

రేపు ప్రవేశ పరీక్షలు

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2023 –24వ విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7, 8, 9, 10 తరగతులలో ఖాళీ సీట్లకు కూడా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష, 2 గంటల నుంచి 4 గంటల వరకు 7, 8, 9, 10 తరగతుల్లో సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను మీసేవ కేంద్రంలో డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని చెప్పారు.

దరఖాస్తుకు రేపు చివరి తేదీ

చిలుకూరు : మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 16 చివరి తేదీ అని మండల పరిధిలోని ఎమ్‌జేపీ బీసీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి గజ్జెల అన్నపూర్ణ శుక్రవారం తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



చిలుకూరులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

చిలుకూరు : బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయినా తమను రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం మూడవరోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చిలుకూరులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

చిలుకూరు : పాత చిలుకూరులోని రామాలయం వద్ద శుక్రవారం గ్రామానికి చెందిన సొసైటీ ఉద్యోగి దొడ్ల బ్రహ్మం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పుట్టపాక కళావతి, బాలెబోయిన ప్రత్యూష, పుట్టపాక పిచ్చయ్య, ఆంజనేయులు, వాసు, వెంకటి, సత్యనారాయణ, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప జయంతి



అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని రామాలయంలో అయ్యప్పస్వామి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు సైదయ్య, ఐలా శ్రీను, వెంకన్న, శ్రీను, ప్రభాకర్ రెడ్డి, సురేష్, లక్ష్మణ్, సత్యనారాయణరెడ్డి, అజిత్ రెడ్డి తదితరులున్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన నాయకులు



నేరేడుచర్లలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు శుక్రవారం హుజూర్‌నగర్ నుంచి బస్సులో తరలివెళ్లారు. బస్సును ఆర్డీఓ వెంకారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : హైదరాబాద్‌లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు నేరేడుచర్ల నుంచి ప్రజాప్రతినిధులు బయలుదేరిన బస్సును మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ జ్యోతి, తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

గరిడేపల్లి : అంబేడ్కర్ విగ్రహ అవిష్కరణ మహోత్సవానికి గరిడేపల్లి నుంచి ప్రజాప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ కన్మంతరెడ్డి వనజ, సర్పంచ్‌లు, ఎంటీసీలు ఉన్నారు.

మఠంపల్లి : అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణకు మఠంపల్లి నుంచి ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు కె.లక్ష్మీవెంకటనారాయణ, కొండానాయక్, తదితరులు ప్రత్యేక బస్‌లో తరలివెళ్లారు.

గడ్డివాము దగ్ధం

హుజూర్‌నగర్ : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన హుజూర్‌నగర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గల మామిడి సైదులుకు చెందిన గడ్డివాముకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. దీనిని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమివ్వడంతో వారు వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పారు. కానీ అప్పటికే గడ్డివాము దగ్ధమవడంతో దాదాపు రూ.60 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయారు.